వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 03, జూన్ 2024 16 పేజీలు



# అంబరాన్నంటిన దశాబ్ది పండుగ

- వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం
- వాడవాడన పదేండ్ల ఉత్సవాలు
- అమరవీరుల స్థూపం ఎదుట ఘన నివాళి
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్, టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకులు




**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

2 వ పేజీలో

# గ్రావెల్ కేటుగాళ్ళు..!



వివరాలు 2 లో..

- ములుగు జిల్లాలో గ్రావెల్ దందా
- అడవుల్లో అక్రమ మైనింగ్
- గుట్టలు మటుమాయం
- పర్యావరణం విధ్వంసం
- పీసా చట్టానికి తూట్లు
- సర్కార్‌కే కేటుగాళ్ళు సవాల్
- మౌనంగా మైనింగ్ అధికారులు
- అధికారుల కన్నుసన్నల్లో గ్రావెల్ దందా ?
- భారీగా ముడుపులు ముట్టాయన్న ఆరోపణలు

**ములుగుక్రెం, ప్రభాతవార్త :**

ఎర్రమట్టి కొండలు అవి. చారిత్రక ఆనవాళ్ళు. ప్రకృతి రమణీయత సోయగాలు. ఈ అపురూప కొండలపై అక్రమార్కుల కన్ను పడింది. గ్రావెల్ కోసం కొండలను మటుమాయం జరుగుతోంది. పర్యావరణం విధ్వాంసం అవుతోంది. అడవుల్లో అక్రమ మైనింగ్ సాగుతోంది. పీసా చట్టానికి తూట్లు పొడుస్తూ కేటుగాళ్ళు సర్కార్‌కే సవాళ్ళు విసురుతున్నారు. మైనింగ్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అధికారుల కన్నుసన్నల్లోనే ఈ అక్రమ గ్రావెల్ తోలకాలు సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద మొత్తంలో సొమ్ములు చేతులు మారడంతోనే ఇది సాధ్య మవుతోందన్న బహిరంగ విమర్శలు వస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు, ఆలుబాక, వీరభద్రారం, అంకన్నగూడెం గ్రామ అటవీ ప్రాంతాల్లో సాగుతున్న గ్రావెల్ దందాపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక నిఘా కథనం ...

**-ములుగు జిల్లాలో గ్రావెల్ దందా**


కోట్లాది రూపాయలు విలువ చేసే ఖనిజ సంపదను ఏజెన్సీలో అక్రమ కేటుగాళ్ళు అవినీతి అధికారుల అండదండలతో లూటీ చేస్తున్నారు. కొండలను పిండి చేస్తూ పర్యావరణ విధ్వంసం సృష్టిస్తున్నారు. వెంకటా పురం, ఏటూర్‌నాగారం మండలాల్లో అక్రమ మైనింగ్‌కు కొందరు తెర లేపారు. బహిరంగంగానే గ్రావెల్ తోలకాల దందాకు తెర లేపారు. వెంకటా పురం (నూగూరు) మండలంలోని సూర వీడు, ఆలుబాక, వీరభద్రారం, అంకన్నగూడెం అటవీ ప్రాంతాల్లో

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా తవ్వకాలు..!

- అనుమతి లేకుండా టిప్పర్లతో మొరం తరలింపు
- యథేచ్ఛగా సహజ సంపద లూటీ
- మామూళ్ల మత్తులో అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానిక ప్రజలు
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు

**రఘునాథపల్లి, ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలో గత కొద్ది రోజులుగా ఖిలాషాపురం, అశ్వరావుపల్లి గుట్టలను పిండిచేస్తుంటే మరోవైపు కుర్చపల్లి కెనాల్ కరకట్ట మట్టిని సైతం వదలకుండా అధికారుల



8 లో..

# జోరుగా వేసవి దుక్కులు



౯ వ పేజీలో

- పొలం పనుల్లో రైతన్న బిజీబిజీ
- పొలాలు శుభ్రం చేయటం

**పరకాల-ప్రభాతవార్త**

ఈ ఏడాది వానాకాలం పంటలకు అనుకూలంగా ముందస్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేస్తుండడంతో రైతులు వ్యవసాయ పొలాలను దుక్కిదున్ని చదును చేసుకుంటున్నారు. 15 రోజుల కిందట డివిజన్ వ్యాపంగా మోస్తరు నుంచి భారీగా కురిసిన వర్షాలు సైతం రైతన్నలకు కలిసి వచ్చాయి. ఆయా గ్రామాల్లో రైతులు తమ అనుకూలతను బట్టి ఎద్దుల నాగలి, ట్రాక్టర్ల సహాయంతో పొలాలను దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. వారం రోజుల్లో వచ్చే మృగశిర(మిరుగు) కార్తె వానకాలం సాగుకు అనుకూలం కావడంతో అన్ని గ్రామాల్లో దుక్కిదున్నే పనిలో రైతులు బిజీబిజీ అయ్యారు. ప్రస్తుతం సీజన్‌లో సైతం ఆశించిన పంటలు పండించి వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకునేందుకు రైతులు కోటి ఆశలతో దేవుడిపై భారం వేసి పొలాలను సిద్దం చేసుకుంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, మండలస్థాయి అధికారుల సూచనలను పాటిస్తూ వానకాలంలో లాభసాటి పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవు తున్నారు. రైతులు ఇప్పటికే పలుమార్లు వేసవి దుక్కులను పూర్తి చేసుకోని వానకాలం పంట సాగుకు రెడీ అయ్యారు. ఈ క్రమంలో వ్యవసాయాధికారులు సైతం వేసవి దుక్కులు లాభాలను రైతులకు వివరిస్తున్నారు. గ్రామల్లో రైతులకు నకిలీ విత్తనాలపై వివరిస్తూ వారిపట్ల అదికారులు కఠినంగా వ్యవహరిస్తూ దాడులు నిర్వహిస్తున్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల

# గ్రావెల్ కేటుగాళ్ళు..!

**మొదటి పేజీ తరువాయి :**

పగలనకా .. రేయనకా .. గుట్టలను తొలుస్తున్నారు. వెంకటాపురం ఇసుక దందా కోసం గోదావరి గర్భం వరకు రోడ్లు వేసేందుకు ఈ గ్రావెల్ను తరలిస్తున్నారు. టిప్పర్ లారీలతో భారీ ప్రొక్లైన్లను ఉపయోగిస్తూ విచ్చలవిడిగా గ్రావెల్ తోలకాలు జరుపుతున్నారు. స్మగ్లర్లకు చేతులు నిండా సొమ్ములు వస్తున్నాయన్న ప్రచారం సాగుతుంది. పీసా చట్టాలకు విరుద్ధంగా



ఏజెన్సీ ప్రాంతంలో సహజ వనరుల విధ్వంసం జరుగుతోందని ఆదివాసీ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి మారుపేరు గాంచిన ఎర్రమట్టి కొండల్లో నాణ్యమైన గ్రావెల్ దొరుకుతుండడంతో అక్రమార్కుల కన్ను పడి పర్యావరణ సమతుల్యానికి ఈ అక్రమ గ్రావెల్ దందా గొడ్డలి పెట్టుగా మారిందని పర్యావరణ వేత్తలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండలపై తవ్వకాల కారణంగా వాటిపై ఆవాసం ఉంటున్న అటవీ జీవుల మనుగడకు ముప్పు ఏర్పడిందని, గుట్టలను



తొలుస్తుండడంతో పచ్చదనం సైతం హరించుకుపోతుందని ఆదివాసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షా కాలంలో కొండలపై నుంచి వచ్చే వరద సమీప గ్రామాల్లోని చెరువులకు, ఇతర ప్రాంతాలకు ఇబ్బంది అవుతుందని వారు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలో పోరంబోకు భూములు అటవీ ప్రాంత భూముల్లో అనుమతులు విరుద్ధంగా జరుగుతున్నా అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.

**-మౌనంగా మైనింగ్ అధికారులు**

ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం సంబంధిత మైనింగ్, ఫారెస్టు, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగంగా పెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నప్పటి ఎందుకు సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. భారీ మొత్తంలో ముడుపులు అందాయని, అందుకే గ్రావెల్ వ్యాపారం మూడు లారీలు, ఆరు



ప్రొక్లైన్లు అన్న చందంగా సాగుతోందని విమర్శలు వస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు అంటి అంటనట్లు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆదివాసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నాయి. గ్రావెల్ దందాకు ఎదురుచెప్పే అధికారి లేదని, సంబంధిత అక్రమార్కులు బహిరంగంగానే వ్యాఖ్యానించడం విడ్డూరం. విచ్చలవిడిగా సాగుతున్న గ్రావెల్ దందా వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అక్రమార్కులు గ్రావెల్ను అందినకాడికి దోచుకుంటూ ఏడీ మైన్స్ శాఖలోని కొందరు అధికారులకు కొంత ముడుపులు ఇచ్చుకుంటూ కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ అక్రమంగా వ్యవహారం సాగుతోందని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఫారెస్టు అధికారులు, రెవెన్యూ అధికారులు కూడా ఎందుకు అటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రావెల్ దందా ముఠా ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి సహజ వనరుల సంరక్షణకు అడువులు వేయకపోవడం విడ్డూరమని ప్రజాసంఘాల నేతలు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రావెల్ ముఠా సభ్యులు రోజు వారీ మామూళ్ళు ముట్టచెప్పుతున్నారని, ఇప్పటికే లక్షల రూపాయల సొమ్ములు చేతులు మారాయని పలువురు బహిరంగ ఆరోపణలే చేస్తున్నారు. పగలే కాకుండా






రాత్రి వేళలో కూడా గ్రావెల్ దందా సాగుతుండడంతో రణగోణ ధ్వనులతో సమీప ప్రజలు ప్రాణాలు అరిచేతితిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ఈ అక్రమ మైనింగ్కు అడ్డుకట్ట వేయాలని లేదంటే విలువైన సంపద కొల్లకొట్టబడుతుందని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జూన్ 2 (ప్రభాతవార్త*

కతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపిపి యర్కల సుధాకర్గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్రెడ్డి, సింగిల్విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్రెడ్డి, ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు, గోళి నరేందర్రెడ్డి, రఘు, మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్గుప్తా, పంజాల పెంటయ్య, వెంకటేశం తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నడికూడ,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నడికూడ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యా లయంలో ఎమ్మార్వో నాగరాజు జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్ఐ హేమానాయక్, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్ జెండా ఎగురవేశారు ఎంపిపి మచ్చ అనసూర్య, ఎంపిటిసిలు పాల్గొన్నారు. అలాగే గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు జెండా ఎగురవేశారు.

## ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్న ఏఎస్ఐ కొమురయ్య

*ప్రభాతవార్త-సుబేదారి:*



పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఏఎస్ఐ కొమురయ్యకు ఉత్తమ సేవా పథకాన్ని సీపీ అంబర్కిషోర్ఝా అందించారు. డిపార్టుమెంట్లో ఉత్తమ సేవా ప్రతిభ కనబర్చిన హనుమ కొండ ఎస్హెచ్వోకు చెందిన ఏఎస్ఐ కొమురయ్యకు ఉత్తమ సేవా పథకం అందినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీతో పాటు డిపార్టు మెంట్ సిబ్బంది ఆయనను అభినందించారు.

## వడ దెబ్బతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

*ఏటూర్నాగారం, (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అమీన్ ఖాన్ (35) వడదెబ్బతో మృతి చెందాడు. ఆదివారం ఉదయం రోజు లాగా ఇసుక క్వారీలో పనికి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో ఎండ తీవ్రత ఎక్కువుగా ఉండటంతో మధ్యాహ్నం వడదెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంత ప్రభుత్వం సహాయం అందించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన దశాబ్ది పండుగ

**మొదటి పేజీ తరువాయి :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. రాష్ట్ర అవతరించి పదేళ్ళ పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్స వాల నేపథ్యంలో పదేళ్ల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాడవాడన, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన అమర వీరులకు నివాళులు అర్పించారు. జై తెలంగాణ నినాదాలు చేస్తూ అమరుల త్యాగాలను గురుచేశారు. ఆ నాటి ఉద్యమకారులకు, ప్రముఖులకు ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

**అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలి..**

అభివృద్ధిలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలుపాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో కలెక్టర్, అధికారులు తెలంగాణ తల్లి, ఆచార్య జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి, జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను



వివరించారు. అంతకుముందు ఖిలావరంగల్లోని అమరవీరుల స్థూపానికి జ్యోతి వెలిగించి, పూలు వేసి నివాళులర్పించారు. అలాగే వరంగల్ మహా నగరపాలక సంస్థలో ఘనంగా ఆవిర్భావ దశాబ్ది



దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరులకు మేయర్, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ఉద్యోగులు నివాళు అర్పించారు. అలాగే హనుమకొండలోని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలను జరుపుకున్నారు. కాగా, తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రతిభచూపిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్కిషోర్ ఝా సేవా పతకాలను అందజేశారు.











## బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు మల్లారెడ్డి**

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలీట బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని బిజేపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సీనీయర్ నాయకులు దుర్గం తిరుపతి, మాజీ అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, తోడె వీరారెడ్డి, గంట అంకయ్య, డోలి అర్జయ్య, స్వామి, కుమార్, శ్రీశైలం, చెలిమల శ్రీనివాస్, రాజేషః రెడ్డి, సుదర్శన్, మంత్రి సునీల్, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

*చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు,వివిధ పార్టీల నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల ఎదుట, పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి, వేడుకలు జరుపుకున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఎండి ఖాజా మోహియోద్దిన్, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, మార్కెట్ కార్యాలయంలో సూపర్ వైజర్ ఆడెపు రాజేందర్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం మంజుల, సివిల్ ఆస్పత్రిలో సూపరిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి, సాంఘీక సంక్షేమం బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, కాకాతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎండి రాజ్ మొహమ్మద్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏవైఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తిరుపతి, బిఆర్ఎస్ యూత్ నాయకుడు రమేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ వేణు సింగ్, బీసి,ఎస్సీ బాలికల హాస్టల్లో మ్యాట్రిన్ వార్డెన్లు జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడివో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ ఎస్సై శ్రావణ్ కుమార్, ఆర్ఐ రాజు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

*చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త*

మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మృతుల కుటుంబాలను ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల రమేష్ ముదిరాజ్ఆధ్వర్యంలో పరామర్శించి, ఓదార్చారు. ఓడితల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మెరుగు మహేందర్ తల్లి పద్మ మృతి చెందారు, మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ తల్లి వెంకటలక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, కోషాదికారి మాచర్ల సంజీవ్, కటుకూరి రాజు, సరిగొమ్ముల రాజేందర్, బుర్రపు తిరుపతి, మ్యాదరి సునీల్, లక్ష్మీ నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృతదేహాన్ని సందర్శించిన తాహసిల్దార్, ఎస్ఐ లు.

*చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త*



వడదెబ్బతో మృతి చెందిన రంగయ్య మృతదేహాన్ని తాహసిల్దార్ ఎండి ఖాజా మొహియుద్దీన్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు ఆదివారం సందర్శించారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన రంగయ్య గత కొంతకాలంగా చిట్యాల మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో యాచకుడిగా జీవిస్తూ కాలం గడిపాడు ఈ నేపథ్యంలో శనివారం వడదెబ్బకు గురై అస్వస్థతకు గురి కావడంతో స్థానిక సివిల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని సందర్శించిన అధికారులు కుటుంబ సభ్యులను పిలిపించి మృతదేహాన్ని అప్పగించారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

*చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త*



మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన కర్రే మహేందర్ రెడ్డి పాడి ఆవు విద్యుత్ షాక్ తో ఆదివారం మృతి చెందింది. గ్రామానికి చెందిన రెడ్డి మహేందర్ రెడ్డి పాడి ఆవు మేత కోసం గ్రామ శివారులోకి వెళ్ళగా తెగిపడిన 11 కెవి విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం మూలంగానే తన పాడి ఆవు మృత్యువాత పడినట్లు ఆరోపించాడు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

*దుగ్గొండి, జూన్ 2, ప్రభాతవార్త*



నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ రాజగోపాల్ అన్నారు. మండల కేంద్రం గిర్నిబావిలో ఎరువుల విత్తనాల షాపులను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టాకు రిజిస్టర్లను బిల్ బుక్కులను పరిశీలించారు. షాపుల ముందు ధరల పట్టికను రాసిపెట్టాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తే బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్నవిత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టులను నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, ఏఈవోలు హనుమంతు, రాకేష్, పోలీసులు, రంజిత్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో మృతుడి కుటుంబాన్ని ఏకలవ్య సంఘం నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన రాయపురం సాయిలు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఏకలవ్యసంఘం బాధ్యులు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూపాయలు 3వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పులుచేరు జంపయ్య, ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురపు శ్రీను, పులుచేరు సమ్మయ్య, పులుచేరు వెంకటేష్, పల్లకొండ పోషాలు, రామస్వామి, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

## తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, జూన్ 2, ప్రభాతవార్త*



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2006-2007 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 42మంది విద్యార్థులు నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులను పెంచాల స్వామి, అశోక్, రవీందర్‌రెడ్డి, సారంగపాణి, శ్రీరామ్, సతీష్, భాస్కర్‌లను మెమోంటోలతో శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. 17 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. 42 మంది విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో మోడెం విద్యాసాగర్, కత్తి రఘు, సతీష్ తిరుపతి, అశోక్, నరేష్, బిక్షపతి, నాగేంద్రబాబు, వినోద్, విష్ణు, ప్రసాద్, మనోజ్, మహేందర్, అజయ్, ప్రశాంత్, నవీన్, రాజయ్య, ప్రియాంక, మానస, అరుణ, రాధిక, సుమలత, కీర్తన, శ్రీదేవి, కంసల్య, అనూష, శ్రీలత, స్వప్నాంజలి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాయినిపహాడ్‌లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

*చెన్నారావుపేట, జూన్ 2, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అంటూ స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి నినాదాలు ఇచ్చారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ప్రధానంగా ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, నిజాం, శోభ, నరేష్, రాయన్న, శౌరి, భాలస్వామి, మేరి అంతయ్య, నయీమ్, దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మౌళికసదుపాయాలకు మొదటి ప్రాధాన్యత

**-కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 2 ప్రభాతవార్త :*



విద్యార్థుల మౌళికసదుపాయాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులను, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ గ్రంథాలయాలు, ప్రయోగశాలలో సదుపాయాలకు ప్రాధాన్యత చేపడుతున్నారన్నారు. రెండురోజుల క్రితం జరిగిన స్టాండింగ్ కమిటీ పూర్తయ్యిందన్నారు. సమయ పరంగా జరగాల్సిన పరీక్షలు, ఫలితాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితం తెలంగాణ ఆవిర్భావం అన్నారు. వారందరికి ఘన నివాళులర్పించారు.ప్రతీ ఒక్క ఉద్యోగి విద్యార్థి కష్టించి పనిచేయాలని, యూనివర్శిటీ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాటారం వార్త
కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఆత్మగౌరవం కరువైంది

**-ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములపై నిరంతరం దాడి కొనసాగుతుంది**

**-ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం బిల్లం శరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ...ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు పూర్తిస్థాయిలో అందలేదని నిధులు దుర్వినియోగం అయినాయని నియమకాలు చేపట్టలేదని వారు విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవమే కరువైందని, నిత్యం ఆదివాసులపై ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములపై నిరంతరం దాడి కొనసాగుతుందని వారన్నారు. గత ప్రభుత్వం కొంత మేరకు అటవీ పట్టాలిచ్చినప్పటికి పూర్తిస్థాయిలో ఇవ్వలేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా చిత్రహింసలకు గురిచేసి ఈ మధ్యకాలంలో ఇచ్చినటువంటి పట్టాలతో ఒకేసారి పోడు రైతులకు, రైతుబంధు పొందారని, 2018 నుండి 2023 వరకు పట్టాలు లేకపోవడంతో పోడు రైతులు నష్టపోయారని వారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు ఎకరాల వరకే రైతు భరోసా ఇవ్వడం అన్యాయమని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నష్టపోయిన నష్టాన్ని పూడ్చడానికి పోడు రైతులకు 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని వారు కోరారు. అయినప్పుడు మాత్రమే రెవెన్యూ పట్టాలు ఉన్నవారికి మధ్య ఆర్థిక సమానత్వం వస్తుందని లేకపోతే ఆర్థిక, అసమానతలు సృష్టించడంలో ప్రభుత్వాలే ముఖ్యపాత్ర పోషించడంతో పాటు ఆదివాసి గిరిజనులపై వివక్షత చూపించినట్లు అవుతుందని వారు అన్నారు. అదేవిధంగా పోడు పట్టాలకు బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడం చేత ఆ రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులని ఆశ్రయించి వారు పండించిన పంట మొత్తం సావుకరులకే తాకట్టు పెట్టడం అవుతుందని, ఈ సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకొని బ్యాంకు రుణాలు ఇప్పించాలని, అదే విధంగా అర్హులైన వారందరికి అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికి యంత్రాలు పెట్టి దున్నుకోవడానికి అనుమతించాలని, బోర్లు, కరెంటు లైన్ వేసుకోవడానికి ఫారెస్ట్ డిపార్మెంట్ నుంచి అనుమతులు ఇప్పించాలని, వారు డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, పెద్ది శేఖర్, బిళ్ళం శరత్ తదితరులు ఉన్నారు.

## కఠిన సేవా పథకాన్ని అందుకున్న సిఐ రంజిత్ రావు

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శాయంపేట రూరల్ సీఐగా పని చేస్తున్న పొన్నమనేని రంజిత్ రావుకు సీపీ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో కఠిన సేవా పథకాన్ని అందించారు. విధి నిర్వహణలో రాణించే పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన సేవా పతకాన్ని ప్రకటిస్తోంది. కాటారం పోలీస్ సర్కిల్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాల్లో విధి నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. మాఫియా, అసాంఘీక కార్యకలాపాల పట్ల సిఐ రంజిత్ రావు ప్రత్యేక దృష్టి సారించి అందరి మన్ననలు పొందారు. ఈక్రమంలో శాయంపేట సిఐగా విధులు నిర్వర్తిస్తున్న రంజిత్ రావుకు 2024 సంవత్సరానికి గాను కఠిన సేవా పతకాన్ని ప్రకటించింది. మంచిర్యాల పట్టణ ప్రాంతానికి చెందిన రంజిత్‌రావు 2012సంవత్సరంలో ఎస్ఐగా పోలీసు శాఖలో చేరాడు. 12సంవత్సరాల పాటు వివిధ జిల్లాల్లో సమర్థవంతంగా పని చేసి ప్రస్తుతం సిఐగా విధులు నిర్వహిస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## టియూఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**-అమరవీరులను స్మరించుకున్న ఉద్యమకారులు**

*మల్హర్‌రావు, జూన్ 2, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్లలోని హనుమాన్ సెంటర్‌లో ఉద్యకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎన్నో పోరాటాలు, ఎందరో బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ బతుకు కోసం, భాష కోసం, నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో గత బిఆర్ఎస్ పాలనలో అమరుల, ఉద్యమకారుల, విద్యార్థుల ఆకాంక్షలు అడి ఆశలుగానే మిగిలాయని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో అమరవీరులు, విద్యార్థులు, ఉద్యమకారులు, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నేరవేర్చే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, తాడిచర్ల పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్క ప్రకాష్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని రాజయ్య యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, మండల ప్రధాన కార్యదర్శి బూడిద సతీష్, చొప్పరి రాజేందర్, అక్కపాక సమ్మయ్య, షేక్ చాంద్ పాషా, కొండ్ర సారయ్య, మీనుగు నాగయ్య, తోకల గట్టయ్య, కోట నవీన్, బడితెల వెంకటస్వామి, ఆకుల సదానందం, బండారి శంకరయ్య, ఆకుల రాజేషం, ఊట్నూరి రమేష్, సంతోషం రాజిరెడ్డితో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చేశారని అన్నారు. అందరికీ స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, టిపిసిసి రాష్ట్ర మహిళా కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, అయిత శకుంతల, కుడిమేత సరస్వతి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చీమల సత్యం, మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, చీమల వెంకటస్వామి, కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పసుల మొగిలి, మాచర్ల రాజు, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కొట్టె జనార్దన్, బొమ్మ సమ్మిరెడ్డి, మంత్రి ప్రభాకర్, సుందిళ్ల ప్రభుదాస్, కుమ్మరి రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెపల్లెనా ఎగిరిన మువ్వన్నెల జెండా

**-ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం**

**-పాల్గొన్న అధికారులు, నాయకులు**

*మల్హర్‌రావు, జూన్ 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పదవ అవతరణ దినోత్సవంను మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించగా, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రవికుమార్, తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, కొయ్యూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వడ్లకొండ నరేష్, పిహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ రాజు, పిఏసిఎస్‌లో వైస్ ఛైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, జూనియర్ కళశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ జయప్రకాష్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సంపత్ యాదవ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీలు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## శృతిని పరామర్శించిన నాయకులు

*కాటారం, జూన్ 2, ప్రభాతవార్త*



కాటారం గ్రామానికి చెందిన శీలం దుర్గారావు కోడలు శృతి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కాగా విషయం తెలుసుకున్న ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. వారివెంట పున్నం రమేష్, కొంగోర్ల రామ్ నారాయణ, వంశీ, సూర్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

*కాళేశ్వరం, జూన్ 2, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిత హోటల్‌లో మేనేజర్ జక్కం సురేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

-గ్రామ పంచాయతీలో..

గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ జెండా ఎగురా వేశారు. ఈసందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ..ఎందరో అమరవీరుల త్యాగంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*మహాముత్తారం, జూన్ 2, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, స్థంభంపల్లి(పిపి) మాజీ సర్పంచ్ జాడీ రాజయ్యను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, పోలారం మాజీ సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండగోర్ల అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పక్కల రాజబాబు, మారుపాక రాజేంద్రప్రసాద్, రేవెల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త-హన్మకొండ(సుబేదారి/బాలసముద్రం):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ నివాళ్లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ, వరంగల్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తాజీ, వాఖేడే, హనుమకొండ అడీషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) రాధిక గుప్త, హన్మకొండ అడీషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-పోలీస్ కమీషనరేట్‌లో....**

వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ కమీషనర్ కార్యాలయం భవనంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా చిన్నారులకు, సిబ్బందికి, మిఠాయిలు అందజేసి అధికారులు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేవారు.

**-సుబేదారి పోలీస్టేషన్‌లో....**

సుబేదారి పోలీస్టేషన్‌లో సీఐ సత్యనారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 యేండ్ల తెలంగాణ రాష్ట్రం నెరవేరి దశాబ్ధి గడించింది. తెలంగాణ ప్రాంతం ఎన్నో వివక్షలకు గురైందని తెలంగాణ తొలిదశ నుండి మలిదశ వరకు ఎంతో మంది విద్యార్థులకు ప్రాణత్యాగం చేశారు. తెలంగాణ సమాజం అంతా మేల్కొని తెలంగాన మలిదశ ఉద్యమం ఉవ్వెతున్న లేని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు.

**-హన్మకొండ పోలీస్టేషన్‌లో....**

తెలంగాణ రాష్ట్ర సాధనలో పోలీసుల పాత్ర ప్రముఖమైనదని హన్మకొండ పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ పోలీస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు, రైటర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

**-ప్రజాభవన్‌లో....**

ప్రజాభవన్‌లో జాతీయ పతాకాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పిస్తూ వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రము ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కడియం కావ్య, పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్‌రావు, మహమ్మద్ అంకూష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**-సిపిఐ ఆధ్వర్యంలో...**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గా సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులతో కలిసి కేక్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అంతకుముందు అదాలత్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, జక్కుల రాజుగౌడ్, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్, కండె నర్సయ్య, బత్తిని సదానందం, పూర్ణచందర్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**-పెరుక కుల సంఘం ఆధ్వర్యంలో....**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెరిక విద్యార్థి వసతిగృహం, పెరిక కాలనీ, హంటర్‌రోడ్డు, హనుమకొండ నందు అధ్యక్షులు ఎంబడి రవీందర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు దిడ్డి కుమారస్వామి, గ్రేన్ మార్కెట్ వరంగల్ మాజీ చర్మన్ చింతం సదానందం, తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కీత విజయకుమార్, పెరిక ధాత్రి ఎడిటర్ బరుపటి సంపత్, పెరిక సంఘం రాష్ట్ర నాయకులు ఆకా రాధకృష్ణ, చింతం లక్ష్మీనారాయణ, అల్లం నాగరాజు, పెరిక కాలనీ, హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**-వరంగల్-1 డిపోలో...**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరంగల్-1 డిపోలో డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు జాతీయ జెండాను ఉదయం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆర్టీసి కార్మికులు కీలకపాత్ర వహించారని సుమారు 27 రోజులు ఎక్కడ బస్సులను అక్కడే ఆపేసి రాష్ట్ర సాధనకు తీవ్రంగా కృషి చేశారన్నారు. ఈ రోజు తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసి కార్మికులది ప్రముఖ పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ టి.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావం రోజును పురస్కరించుకొని పర్వతగిరి మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అమవీరుల చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దూర దృష్టితో చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించి రాజ్యాంగంలో ఆర్టికల్ మూడు పొందుపరచడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సార్థ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జన్ను నర్సయ్య, వల్లందాస్‌కుమార్, తాటికాయల నర్సయ్య, కట్ట వీరభద్రయ్య, దొమ్మటి వీరస్వామి, చీమల చంద్రయ్య, మంద రవీందర్, రంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంబరంగా దశాబ్ధి పండుగ...!

**-మున్సిపల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్**

**-పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు**

పరకాల, జూన్ 2, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి పదేళ్లవుతున్న నేపథ్యంలో రకాలలో దశాబ్ధి పండుగను సంబరంగా జరుపుకున్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, అమరామంలో రాష్ట్ర దశాబ్ధి పండుగ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కమీషనర్ నరసింహా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు నేతలు, కౌన్సిలర్లు హాజరయ్యారు. తొలుత తెలంగాణ తల్లి, తెలంగాణ జాతిపిత ప్రొఫేసర్ జయశంకర్, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ జాతీయ ఎండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపిస్తూ నేతలు, కౌన్సిలర్లు, అధికారులు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, అమరుల త్యాగఫలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణరాష్ట్రం పురుగతితో అమరవీరుల త్యాగాలకు అసలైన నివాళి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో తెలంగాణ ఆగమైందని, ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తెలంగాణలోని అన్నిరకాల ప్రజల వ్యతిరేకతను బిఆర్ఎస్ ప్రభుత్వం మూటగట్టుకోవడం వలనే నిరాశ నిస్పృహలో ఉన్న తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను గద్దెదించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌ను తెలంగాణలో ప్రజలు అందలం ఎక్కించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మొదటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్‌ఖార్గే సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆడంబరంగా, అంగరంగా వైభవంగా ఘనంగా నిర్వహించడం తెలంగాణ ప్రజల అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపాల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## పేదలను ఆదుకునేది నరేంద్రమోడి ప్రభుత్వమే

పరకాల, జూన్ 2, ప్రభాతవార్త



పేద ప్రజలను ఆదుకునేందుకే ముచ్చటగా మూడోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రి కావడం ఖాయమని బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా నిత్యవసర సరుకులను రేషన్ బియ్యాన్ని అందించిన ఘనత నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు టీకాలను కూడా ఉచితంగా పంపిణి చేశారని ఆయన గుర్తు చేశారు. రాభోయే రోజుల్లో ప్రజల కోసం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నెల 4న రిగే ఎన్నికల కౌంటింగ్‌లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు నరేంద్ర మోడి వైపు మొగ్గు చూపారని ఆయన తెలిపారు.

## వడదెబ్బతో గొర్ల కాపరి మృతి

పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త

వడదెబ్బతో గొర్లకాపరి మృతిచెందిన సంఘటన మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎర్రబోయిన సారయ్య (48) అనే గొర్ల కాపరి మృతిచెందాడు. సారయ్య రోజువారిగా గొర్లకాడికి వెళుతుంటాడు. ఈ క్రమంలో శనివారం గొర్లను కాపడం కోసం వెళ్లి అస్వస్థతకు గురై ఆదివారం ఉదయం సారయ్య మృతిచెందినట్లు సారయ్యకు భార్య రజిత, కుమారుడు రాజు ఉన్నారు.

## అమరుల త్యాగఫలమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

పర్వతగిరి, జూన్ 2, ప్రభాతవార్త



తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో ఎందరో అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని కల్లెడ ప్రత్యేక అధికారి సాయిరాం అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కల్లెడ గ్రామపంచాయతీలో త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన అమరవీరులను స్మరించుకొని నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం.రమేష్, వి.రమేష్, ఎం.యాదయ్య, ఎన్నమనేని వెంకటేశ్వరరావు, పేపర్ రాజు, బాలరాజు, గ్రామ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పర్వతగిరి ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి కమల జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల సిబ్బంది, పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్

### ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### గ్రామపంచాయతీ సిబ్బందితో జెండావిష్కరణ

ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా ములుగు గ్రామ పంచాయతీ సిబ్బంది చేత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వారి పట్ల అసోసియేషన్ ఉద్యోగులకు ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడుగూరి నాగేశ్వర్ రావు, జిల్లా బాధ్యులు కలాలి మొగిలి మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలు ఆత్మ గౌరవం నినాదంతో సబ్బండ వర్ణాలు సకల జనుల సమ్మెలో పాల్గొని సాధించుకున్న రాష్ట్రంలోని అభివృద్ధి ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందేలా చూడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రామ పంచాయతీ సిబ్బంది, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### హామీలను నెరవేరుస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :



మంత్రి సీతక్క ఆదేశం మేరకు జిల్లా అధ్యక్షుడి సూచన మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వారిని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కోసం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక 6 గ్యారంటీలలో 5 గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు ఎకరాకు 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. 100 రోజుల పాలనలో 34 వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చిందని, గ్రూపు 1, గ్రూపు 2, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 12 వేల టీచర్ పోస్టులను నియమించన్నుట్లు చాంద్ పాషా తెలిపారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు కరకగూడెంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఎంపీపీ రేగా కాళిక,అధికారులు తెలంగాణ తల్లి,ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలు మాలలు వేసి,జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. తాహసీల్దార్ నాగప్రసాద్,ఎంపీడీవో వెంకటేశ్వరావు,ఎస్సై ఎ రాజేందర్ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## చింతిర్యాల ఇసుకర్యాంపునకు ట్రెంచ్ తవ్వించిన అధికారులు

అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త.



మండలంలోని చింతిర్యాల ఇసుకర్యాంపు నుండి రాత్రివేళలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న విషయం తెలుసుకున్న తహశీల్దార్ బి స్వర్ణ శనివారం రాత్రి ట్రాక్టర్లు గోదావరినదిలోకి దిగకుండా ట్రెంచ్ తవ్వించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించేవారిపై చర్యలు చేపడతామన్నారు.ట్రెంచ్ తవ్వించినవారిలో ఆర్ఐలు రాజేశ్వరరావు నాగమణి వున్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధే

### మండల పార్టీ అధ్యక్షులు సూర్యనారాయణ

వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :



మంత్రి సీతక్క ఆదేశం మేరకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు వెంకటాపూర్ మండల పార్టీ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ తాళ్లపాడు క్రాస్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూర్య నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. 1969 లో తొలి తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కోసం శంకర్ తొలి అమరుడైనాడని, దీనికి స్పందించి అప్పటి మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ రాజీనామా చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడింది కాంగ్రేస్ పార్టీ అని పార్లమెంట్‌లో బిల్లు పెట్టేటప్పుడు పెప్పర్ స్ప్రేకు గురైన వ్యక్తి కాంగ్రేస్ ఎంపీ పొన్నం ప్రభాకర్ అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం 11 వ సంవత్సరంలో అడుగు పెట్టిందని, ఇది ప్రజా తెలంగాణ అని వారు తెలిపారు. ఈ కార్యాక్రమంలో వెంకటాపూర్ మండల నాయకులు బండి శ్రీనివాస్, మిల్కూరి ఐలయ్య, మామిడిశెట్టి కోటి, చెన్నోజు శ్రీనివాస్, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీకి ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు జీవీని ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు గుడికందుల రాజేంద్రప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద ఘననివాళులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందుగల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వలసాల వెంకటరామారావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, నాగుల్‌మీరా, ఎడ్ల శ్రీనివాస్, పున్నం భిక్షపతి, రుద్ర నాగరాజు, వుంద్రు లక్ష్మీనారాయణ, పిల్లై రాబిన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక, జూన్ 02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, సీతంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి , మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావులు పాల్గొని అమర వీరులు నివాళ్లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీ ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలల్లో, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరుల త్యాగాలు గుర్తు చేసుకుని వారికి ఘన నివాళి ఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవరపు రామకృష్ణ; వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, వీరభద్రం, వెలుగు క్రాంతి సిబ్బంది, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు చింతపంటి సత్యం, కాయం శేఖర్, పలు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వెంకటాపూర్ లో బడిబాట కార్యక్రమం షురూ

### ఎస్టీ కాలనీలో తల్లిదండ్రులను

### చైతన్య పరిచిన ఉపాధ్యాయులు

వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం బడి బాట కార్యక్రమం ప్రారంభించారు. 2025 విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున జూన్ 2 రోజున తెలంగాణ ఆవిర్భావ దినం పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ లు ఎస్టీ కాలనీలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, సిఎం బ్రేక్ ఫాస్ట్ అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి బోధన చేస్తూ వారి మానసిక స్థాయిని బట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ బోధిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో రాష్ట్ర అవతరణ వేడుకలు

### జెండాను అవిష్కరించిన స్పెషలాఫీసర్ శ్రీనివాస్



వెంకటాపూర్, జూన్ 2, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో కార్యాలయంలో జూన్ 2ను పురస్కరించుకొని స్పెషలాఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం రోజున ఘనంగా జరిగాయి. ఎంపీటీసీలు జంగిలి శ్రీలత రవి, పోశాల అనిత వీరమల్లు, పీఏసీఎస్ చైర్మన్ కుమార స్వామి లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరుకాగా స్పెషలాఫీసర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించిన కాంగ్రెస్‌శ్రేణులు

అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త.

రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలలో తెలంగాణ రాష్ట్రసాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న పొడియం నరేందర్ మారోజు కృష్ణమాచారిని శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత పార్టీ సీనియర్‌నాయకులు గాదె కేశవరెడ్డి కాకా రాములు ఓరుగంటి రమేష్ ముత్తినేని శ్రీనివాసరావు బానోతన సదర్‌లాల్ కొండాబత్తుల ఉపేందర్ చెంచల రాము నర్సింహారావు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

*ములుగు, జూన్ 2, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేసిన ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంను అప్పుల పాలు జేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 365 మంది విద్యార్థులను బలిచేసుకున్న తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విషయంలో పార్లమెంట్‌లో బిజెపి ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్ మాట్లాడిన తీరుతో రాష్ట్రం ఏర్పాటు జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలలు అవుతున్న విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, విద్యార్థులకు నిరుద్యోగ భృతి,



జాబ్ క్యాలెండర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి వాటి ఊసే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త సురేందర్, శీలమంతుల రవీంద్రాచారి, భూక్య జవహర్, జినుకల కృష్ణాకర్ రావు, దొంతి రెడ్డి రవిరెడ్డి, రాయంచు నాగరాజు, శ్రీధర్, బిక్షపతి, పాపిరెడ్డి, ప్రవీణ్, ఇరుసవాట్ల నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

**-మామునూరు ఏసీపీ బి.తిరుపతి**

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:*





మంగళవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో జరిగే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ ఏసీపీ బి.తిరుపతి తెలిపారు. ఆదివారం వరంగల్ ఎనుమాముల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ ఈస్ట్, భూపాలపల్లి, వరంగల్ వెస్ట్, పరకాల, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉన్నందువల్ల మార్కెట్‌లోకి జిల్లా రెవెన్యూ అధికారులు, జిల్లా పోలీసు అధికారులు, పార్లమెంటు నియోజకవర్గ ఏంపీ అభ్యర్థులకు, ఏజెంట్‌లకు, మున్సిపల్ సిబ్బందికి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రాత్రికేయులకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. సెక్షన్ -144 అమలులో ఉన్నందు వలన ఏనుమాముల మార్కెట్‌లోకి సామాన్య ప్రజలకు అనుమతి లేదని, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో సామాన్య ప్రజలు ఎవరూ కూడా గుమి కూడి ఉండకూడదని, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ముఖ్యంగా ఎంపీ అభ్యర్థులకు, పోలింగ్ కౌంటింగ్ స్టాఫ్, ఏజెంట్‌లకు, పాత్రికేయులు ఏఎంసీ గేట్-2(సుధాకర్ హోటల్ ఎదురు) నుండి ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన డ్యూటీ పాస్, ఐడి కార్డ్ ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు, పోలింగ్ కౌంటింగ్ స్టాఫ్, ఏజెంట్లు పాత్రికేయులు తమ వెంట తెచ్చుకున్న వాహనాలను ఏఎంసి నందు గల మిర్చి యార్డు నందు మరియువల్లి యార్డు నందు డ్రైవర్లతో పాటు క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసుకొని కౌంటింగ్ హాల్‌ల వద్దకు చేరుకోవాలని సూచించారు. కౌంటింగ్ హాల్‌లోకి వచ్చే కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లుకు, ఎంపీ అభ్యర్థులకు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేనందున, వారి యొక్క సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ నందు జమ చేసి కౌంటింగ్ హాళ్లకు వెళ్లాలని అన్నారు. కౌంటింగ్ హాల్‌లోకి వచ్చే కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లుకు, ఎంపీ అభ్యర్థులు తరుచూ కౌంటింగ్ హాళ్ల నుండి బయటికి రాకూడదని, వాటర్ బాటిల్ ఇతర స్నాక్స్ కౌంటింగ్ హాళ్లకు తీసుకెళ్లకూడదని అదేవిధంగా కాశిబుగ్గ నుండి మొగిలిచర్ల వెళ్లే సామాన్య ప్రజలు వారి వాహనాలను బాలాజీ నగర్ చౌరస్తా నుండి 100 ఫీట్ రోడ్డు ద్వారా నర్సంపేట మెయిన్ రోడ్డు వైపు వెళ్లాలని అదే విధంగా రెడ్డిపాలెం జంక్షన్ నుండి కాశిబుగ్గ వైపు వచ్చే సామాన్య ప్రజలు వాహనాలు రెడ్డిపాలెం జంక్షన్ నుంచి వయా గొర్రెకుంట రోడ్డు ద్వారా నర్సంపేట మెయిన్ రోడ్డు వైపు వెళ్లాలని సూచించారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో సీఐ పులి రమేష్, ఎస్ఐలు పోగుల శ్రీకాంత్, రాజు నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా
# రాష్ట్ర అవతరణ వేడుకలు

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:*

ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ కార్యాలయం భవనంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా చిన్నారులకు సిబ్బందికి మిఠాయిలు అందజేసి అధికారులు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు
## ఉచిత వైద్యం అందిస్తా

*చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త*



కెతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాల్లో అమరులైన కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యంను ఉచితంగా అందజేస్తానని సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు డా॥ శివప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిరా ్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా పతంగికి చెందిన తెలంగాణ అమరులైన బోయ శ్రీధర్, పల్లం లోకేష్ కుటుంబ సభ్యులను ఆదివారం ఘనంగా సత్కరించారు. వారి కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యంను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డా॥నరేందర్, బాతరాజు ఆగయ్య, బండ శేఖర్, మిర్యాల సంతోష్, బోయ భిక్షం, నేరేడు మహేష్, చిట్యాల బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఘనంగా తెలంగాణ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీష్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి అంతటి విజయ, కాంగ్రెస్ కార్యాలయంలో మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు.

## శౌర్య పథకం అందుకున్న
## ఎస్సై తిరుపతిరావు

*వెంకటాపురం(నూగూరు),జూన్2,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పలువురి పోలీస్ అధికారులకి జిల్లా ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా సేవా పథకాలను ఆదివారం నాడు అందజేశారు. ఇందులో భాగంగా మండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కొప్పుల తిరుపతిరావుకు శౌర్య పథకం అందజేశారు. మవోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉత్తమసేవాలు అందించినందుకుగాను ఆయనకు ఈపురస్కారం లభించింది.మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై తిరుపతిరావుకు ఈపురస్కారం దక్కడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలపడంతోపాటు.అలాగే భవిష్యత్‌లో విధినిర్వహణలో మరిన్ని పథకాలు సాధించాలని అకాంక్షించారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*వెంకటాపురం(నూగూరు),జూన్2,ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ఆదివారం నాడు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం పురస్కరించుకోని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ అద్వర్యంలో మండల అద్యక్షుడు వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని అవిష్కరించగా, బిఆర్ఎస్ అద్వర్యంలో గంపా రాంబాబు, తాహసీల్దార్ కార్యలయంలో తహశీల్దార్ వీరభధ్రప్రసాద్ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చాలమంది మహానీయుల త్యాగఫలితంగా సిద్దించింది అని స్వరాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణత్యాగం చేస్తే ఇప్పుడు మనరాష్ట్రాన్ని మనం పరిపాలించుకుంటున్నాం అని రాష్ట్రం ప్రగతిపథంలో నడిపించడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గోదవర్తి నర్సింహమూర్తి, దర్ర దామోదర్, వెల్పురి లక్ష్మీనారయణ, ముదుం బా శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్‌రావు,మన్యం సునీల్,చిడెం శివ,గుజ్జం శ్రీనివాస్,పిట్టా సాయిబాబ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సింగరేణి ఉద్యోగుల పాత్ర మరువలేనిది

**ఆశించిన ఫలితాలు సాధిస్తూ ముందుకు పోతున్న సింగరేణి**

**సింగరేణిలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు**

భూపాలపల్లి, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సింగరేణి ఉద్యోగుల పాత్ర మరువలేనిదని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎం కార్యాలయం ఆవరణలో జీఎం జాతీయ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని సింగరేణి మైన్స్ అండ్ రెస్క్యూ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. మన వనరులు, మన ఉద్యోగాలు, మన సంపద మనకే దక్కాలని తెలంగాణ ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరగాలనే లక్ష్యంతో ఎన్నో సుదీర్ఘ పోరాటలు, ఉద్యమాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన మన తెలంగాణ రాష్ట్రం 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపు కుంటున్నా మన్నారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ప్రతి ఏటా ఆశించిన ఫలితాలను సాధిస్తూ తెలంగాణ అభివృద్ధికి పునరంకితమవుతూ బొగ్గుతో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ దేశంలోని ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఎన్నో క్లిష్టమైన పరిస్థితులు వచ్చిన అవిరళ కృషితో సమిష్టి కృషితో లక్ష్యాలను సాధిస్తూ ముందుకు సాగటం శుభపరిణామన్నారు. బొగ్గు, థర్మల్ విద్యుత్ రంగంలో విజయపథంలో దూసుకుపోవటంతో పాటు విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను సమర్థవంతంగా పనిచేస్తూ ఏడాదికి చెల్లించే విద్యుత్ బిల్లులో దాదాపు సగానికి పైగా ఆదా చేయటం జరుగుతుందన్నారు. సోలార్ ప్లాంట్ల సామర్థ్యంను 235 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు పెంచటానికి ప్రణాళికలను రూపొందించటం జరిగిందని వివరించారు.



భూపాలపల్లి ఏరియాలో గడచిన ఆర్థిక సంవత్సరంలో ఖర్చులను తగ్గించుకోవటం ద్వారా సుమారు 145 కోట్లను ఆదా చేశామ న్నారు. భూపాలపల్లి ఏరియా గనులలో వివిధ సమస్యల వలన ఆశించిన మేరకు ఉత్పత్తి చేయలేక పోతున్నామని, ప్రధానంగా మెడికల్ ఇన్‌వాలీడేషన్ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులు పదవి విరమణ చేయటం, గైర్హాజర్ శాతం ఎక్కువగా ఉండటం వలన ఉత్పత్తి తగ్గుముఖం ఉందన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు 1507 మంది ఇన్‌వాలీడేషన్ కాగా 1269 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశామని తెలిపారు. గనులలో ప్రమాదాల నివారణకు రక్షణ సూత్రాలను తప్పని సరిగా పాటించాలని అవగాహన కార్యక్రమాలను చేపట్టా మని, రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పని సరిగా హెల్మెట్ వాడాలని నిర్ణయించా మన్నారు. అంతకు ముందు పట్టణంలో తెలంగాణ రన్ నిర్వహించగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, అధికారులు అధికారులు జోతి, రామకృష్ణారెడ్డి, జివిల్ ప్రసాద్, రాజశేఖర్, రవికుమార్, బిక్షమయ్య, డాక్టర్‌సురేష్, బాలరాజు, సీజే సురేఖ, క్రాంతికుమార్, బి శ్యాంప్రసాద్, జి రాజు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా తవ్వకాలు..!

**మొదటి పేజీ తరువాయి :**



రఘునాథపల్లి మండలంలో గత కొద్దిరోజులుగా ఖిలాషాపురం, అశ్వరా వుపల్లి గుట్టలను పిండిచేస్తుంటే మరోవైపు కుర్చపల్లి కెనాల్ కరకట్ట మట్టిని సైతం వదలకుండా అధికారుల అండదండలతో మట్టిదొంగలు రెచ్చిపోతు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇష్టారాజ్యంగ మైనింగ్ అధి కారులు మామూళ్ల మత్తులో జోగుతూ మట్టిమాఫియాకు అనుమతులు ఇస్తుంటే దాన్ని ఆసరాగా చేసుకొని మండలంలో మట్టి మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతూ గుట్టలకు హిటాచీలు పెట్టి టిప్పర్‌లలో మట్టిని నింపుతూ ఎలాంటి వే బిల్ లేకుండా ప్రైవేటు తరలిస్తు సొమ్ము చేసుకుంటూ మట్టిదొంగలు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏ టిప్పర్‌కైనా వే బిల్ తప్పనిసరి కాగా ఈ నిబంధనలు ఏవీ కూడా మట్టిదొంగల ముందు పనిచేయవు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులోజోగుతున్నారని మండల నరవజలు మండిపడుతున్నారు. మట్టిదొంగలు అశ్వరావుపల్లి ప్రభుత్వ భూమిలో భారీ యంత్రాలతో ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుపుతూ రోడ్డుకోసమని చెప్పి మట్టిని తరలిస్తుంటే ప్రభుత్వం రోడ్డు వేయడానికి కాంట్రాక్టరుకు డబ్బులు చెల్లించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు వెనుకడుగు వేయడం పట్ల అధికార పార్టీకి చెందిన బడా రాజకీయ నాయకుని ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సహజ సంపదను కొల్లగొడుతున్న మట్టిమాఫియాపై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

టేకుమట్ల, ప్రభాతవార్త

టేకుమట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయలతో పాటు అన్ని గ్రామాలలో గ్రామ పంచాయితీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. టేకుమట్ల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో అనిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, గ్రామాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శిలు, అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ మట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పది సంవత్సరములు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్నామని అన్నారు. వారి త్యాగాలను ఎప్పుడు మరువరాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనిత, ఎంపిఓ సురేష్, ఎస్సై ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కూర రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దసారపు సదానందం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి మోత రాజమౌళి మారం కొమురయ్య, మండల నాయకులు పోలు దాసరి రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ పీఏసీఎస్‌లో జెండావిష్కరించిన సీఈఓ

వెంకటాపూర్, ప్రభాతవార్త :

జూన్ 2ను పురస్కరించిని తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం వెంకటాపూర్ పీఏసీఎస్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పీఏసీఎస్ సీఈఓ యాసం శంకరయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుమార స్వామి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# యథేచ్ఛగా గుట్కా అమ్మకాలు

**-పట్టించుకోని అధికారులు**

**-గుట్కాలకు బానిసలవుతున్న విద్యార్థులు**

**-ఆందోళనలో తల్లిదండ్రులు**

పరకాల- ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో గుట్కా అమ్మకాలు నిషేదించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని కొంత మంది పాన్‌షాప్ నిర్వాహకులు తుంగలో తొక్కు తున్నారు. ప్రభుత్వం ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాన్‌షాప్, కిరాణా షాపులలో గుట్కా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. పట్టణంలోని పాన్ షాపులలో గుట్కాలు అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్నారు. కాలేజీలు, స్కూల తేడా లేకుండా అమ్మకాలు చేయడంతో విద్యార్థులు గుట్కా సిగిరేట్‌లకు బానిస అవుతున్నారని తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు తేడా లేకుండా అమ్మకాలు కొనసాగించడంతో విద్యా ర్థులు గుట్కా, సిగిరేట్‌లకు అలవాటుపడి అనారోగ్య భారిన పడుతున్నారు. రోజు కొనుగోలు చేసే రెగ్యూలర్ కస్టమర్లకు బహిరంగంగా కాకుండా గుట్టుచాటుగా అమ్మకాలు చేస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికి పట్టించుకోవడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని ఆన్‌షాపులు నిబంధనలకు విరుద్దంగా, అనుమతి లేని ప్రదేశాలలో పాన్‌షాపులు నిర్వహిస్తున్నారు.అర్ధరాత్రి వరకు విక్ర యాలు కొనసాగించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్న నిర్ణయాన్ని తుంగలో తొక్కుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జనగామ కోర్టులో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-జాతీయపతాకం ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

జనగామ టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జనగామ జిల్లాకేంద్రం లోని కోర్టు ఆవరణలో జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రవీంద్రశర్మతోపాటు సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి.వెంకట రామ్ నర్సయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగుండులా చంద్ర ఋషి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాల స్టీఫెన్, భిక్షపతి, ఏజీపీ రామ్ గోపాల్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు జూనియర్ న్యాయవాదులు, డిస్ట్రిక్ట్ స్టాఫ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ స్టాఫ్ పాల్గొన్నారు.

# చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మేడి రజిత– రమేష్ దంపతుల కూతుళ్ల సహస్ర, శతజ్ఞల చిన్నారులను సారీ ఫంక్షన్ వేడుకలు స్థానిక సిద్దార్థ గురుకులంలో ఆదివారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నారులను ఆశీర్వ దించారు. వీరి వెంట పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీని వాస్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, యాకయ్యగౌడ్, బొంత శ్రీనివాస్, మజ్జిగ రాంబాబు, జోరు వీరయ్య, భూక్య భాస్కర్, గజ్జి రాజు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
**- జిల్లా ప్రజలందరికీ తెంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవ శుభాకాంక్షలు**
**- అభివృద్ధిలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టి కృషిగా చేయాలి**
**- జిల్లాను సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నాం**
**- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమరుల త్యాగాల గుర్తింపుని తీసుకువద్దాం**





*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరనలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్యను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 11వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంలో ఈ రోజూ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరయిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజప్రతినిధులకు, న్యాయమూర్తులకు, అధి కారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, కవులకు, కళాకారులకు, ఉద్యమ కారులకు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మికలకు, కర్షకులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలందరికి నా హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు 60 ఏళ్లుగా చేసిన పోరాటం విజయవంతమై జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించింది. అందుకే ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాన ప్రజలు ఒక పెద్ద పండుగలా జరుపుకుంటారని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం ఎంతోమంది అసువులు బాసిన అమరులను స్మరించుకుంటూ అభివృద్ధి దిశగా జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలంతా సమిష్టి కృషిగా చేయాలని కోరారు. ఈ తెలంగాణ రాష్ట్రం కోసం 6 శతాబ్ధాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల రాష్ట్రంగా రూపు దిద్దుకుంటూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మన తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ, సమగ్రా భివృద్ధితోపాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సూచిం చారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సర్కారు వైద్యంలో పేను మార్పులు తెచ్చామనిర, ఇంటింటికి త్రాగునీరు, రైతాంగానికి చేసిన మేలు, మహిళా సంక్షేమం, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, వ్యవసాయంలో సాధించిన విజయాలు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ వచ్చే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి, పంటలు కలకలలాడుతూ ఉండాలని, రైతులకు మంచి జరిగి ఆర్థికంగా పరోగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. అదేవిధంగా 2024 మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో వరంగల్ జిల్లా నుండి 9445 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8708 మంది ఇద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లాలో 5914 మంది విద్యార్థులు రాయగా 3676 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధిస్తున్నారు. ఇటీవల శాసనసభ, పార్లమెంట్, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకుతావులేకుండా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వారతావరణంలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టబద్రుల శాసనమండలి ఉప ఎన్నికలో 73.91 శాతం ఓటింగ్ పోల్ అయ్యిందని, దీనికి సహకరించిన అధికారులను, ప్రజలను అభినందించారు. లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజవకర్గ వోటింగ్ శాతం 2019లో 63.07 పోల్ కాగా 2024లో 68.86 వోటింగ్ వాతం పోల్ అయ్యి 5.21 వోటింగ్ వాతం పెరగడంపై హర్షం వ్యక్తం చేశారు. అందుకు షహకరించిన ఓటర్లకు, జిల్లా యంత్రాంగానికి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో వరంగల్ డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# జోరుగా వేసవి దుక్కులు

**మొదటి పేజి తరువాయి :**

గ్రామాల్లో రైతులు తమ అనుకూలతను బట్టి ఎద్దుల నాగలి,ట్రాక్టర్ల సహాయంతో పొలాలను దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు.వారం రోజుల్లో వచ్చే మృగశిర(మిరుగు) కార్తె వానకాలం సాగుకు అనుకూలం కావడంతో అన్ని గ్రామాల్లో దుక్కిదున్నే పనిలో రైతులు బిజీబిజీ అయ్యారు.ప్రస్తుతం సీజన్‌లో సైతం ఆశించిన పంటలు పండించి వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకునేందుకు రైతులు కోటి ఆశలతో దేవుడిపై భారం వేసి పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు,మండలస్థాయి అధికారుల సూచనలను పాటిస్తూ వానకాలంలో లాభసాటి పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.రైతులు ఇప్పటికే పలుమార్లు వేసవి దుక్కులను పూర్తి చేసుకోని వానకాలం పంట సాగుకు రెడీ అయ్యారు.ఈ క్రమంలో వ్యవసాయాధికారులు సైతం వేసవి దుక్కులు లాభాలను రైతులకు వివరిస్తున్నారు.గ్రామల్లో రైతులకు నకిలీ విత్తనాలపై వివరిస్తూ వారిపట్ల అదికారులు కఠినంగా వ్యవహరిస్తూ దాడులు నిర్వహిస్తున్నారు.నకిలీ విత్తనాలు,పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరి స్తున్నారు.ఈ క్రమంలోనే ఆయా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి నకిలీ విత్త నాలు, ఎరువులు,పురుగు మందుల వాడకం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నారు.





**లోతు దుక్కులు వల్ల ఎన్నో ప్రయోజనాలు...**

వేసవి కాలంలో లోతు దుక్కులు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని రైతులు, అధికారులు అంటున్నారు.లోతు దుక్కి వల్ల భూమి నీటిని పీల్చుకొవడంతో,భూమిలో నీటి శాతం విలువ ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు భూమి పొరల తెగి అందులో దాగిఉన్న చీడ పీడలు బయటికి వచ్చి ఎండ వేడిమికి చనిపోయి,పురుగులను పక్షులకు మేతగా మారుతాయి. దీనివల్ల వచ్చే సీజన్‌లో చీడపిడలు తక్కువగా ఉండటానికి అవకాశం ఉంది.లోతు దుక్కి వల్ల కింద ఉన్న మట్టిపైకి వచ్చి,పూన ఉన్న మట్టి కింద పోవడంతో భూమి సాంద్రత పెరిగే అవకాశం ఉంది.అందుకే ప్రతి ఏటా పంట పూర్తి అయిన తర్వాత వేసవికాలంలో లోతు దుక్కులు దున్నాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

**పొలాలు శుభ్రం చేయటం...**

గత సీజన్‌లో సాగు చేసిన పంట పొలాల్లో పంట విశేషాలు తొలంగించడం,పొలాలను శుభ్రం చేసి ఎప్పుడు వర్షం పడితే అప్పుడు దుక్కులు దున్నుకోవడానికి సిద్ధం చేసుకుంటున్నారు.జూన్ మొదటి వారంలో వర్షాలు పడితే పత్తిపంట సాగు చేయడం కోసం వారం నుండి రైతులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.ఈ విధంగా వ్యవసాయ పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి.

## వరంగల్ వార్త

# ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు పోతుందని, ఇంకా విద్య, వైద్య, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో మరింత పురోభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, దీనికంతటికి మనందరం కట్టుబడి ఉండాలని, పనిచేసే ప్రతీ వ్యక్తి అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉత్తర తెలంగాణలోని మొట్టమొదటి విద్యకేంద్రం అని, ఈ కళాశాలలో పీవీ నరసింహారావు వంటి మహానుభావులు చదువుకున్న భూమి అని ఆమె అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించారని, సాధించుకున్న తెలంగాణను దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చేసుకొనుటకు మనందరం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ రమేష్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీదేవి, మాధవి, రమేష్, స్వామి, నాగయ్య, భాస్కర్, గిరిప్రసాద్, కొమురయ్య, బోధనేతర సిబ్బంది రాజు, సుశీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎస్సైకి సేవ పథకం

*టేకుమట్ల, ప్రభాతవార్త*



టేకుమట్ల పోలీస్ స్టేషన్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పింగిలి అమరేందర్‌రెడ్డికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్‌ఖారే చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్సైగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ టేకుమట్ల పోలీస్‌స్టేషన్ కు రెండు సంవత్సరాల క్రితం బదిలీపై వచ్చి మండలంలోని ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని, మండల ప్రజలకు మంచి సహాయ సహకారాలు అందిస్తూ ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇతిహాస్ హెడ్ కానిస్టేబుల్ కుమర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్లకు సన్మానం చేసిన ఎమ్మార్వో

*నడికూడ,ప్రభాతావార్త:*



పదవ తరగతి నడికూడ మండల టాపర్ విద్యార్థినిలను నడికూడ తహశీల్దార్ కార్యా లయంలో ఎమ్మార్వో నాగరాజు సన్మానించి అభినంది ంచారు. నడికూడ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో చదివిన ముగ్గురు పదవ తరగతి విద్యార్థినిలు మామిడి హిందు,రామగిరి శ్రీజ,కామిద్రి ప్రశాంతిలను ఎమ్మార్వో సన్మానించి విద్యార్థులు ఇప్పటి నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నడికూడ జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు,స్కూల్ చైర్మన్ పాల్గొన్నారు.

# టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అండగా నాగయ్య

**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**

మండలంలోని బొమ్మెర గ్రామంలో ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ నివాసి, రిటైర్డు టీచర్ గ్రామ సర్పంచ్ కీ.శే. ధార సోమయ్య కుమారుడు నాగయ్య ప్రథమ ప్రోత్సాహక నగదు బహుమతి జీడి వైష్ణవి కి రూ.5వేలు, ద్వితీయ ప్రోత్సహక నగదు ఆలకుంట్ల రమ్య కు రూ.3వేలు, తృతీయ బహుమతి శివరాత్రి పూజకు రూ.2వేలు అందించారు. అలాగే ఎంఎంఎస్‌లో విజయం సాధించిన విద్యార్థిని ఆలకుంట్ల కీర్తనకు ప్రోత్సాహక బహుమతిగా రూ.1వేయి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను ఇచ్చే చిన్న మొత్తమే అయినా మీరు దానిని సద్వినియోగం చేసుకుని ముున్ముందు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ప్రతీ సంవత్సరం ఇదే విధంగా ప్రోత్సాహక బహుమతి అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలని కోరారు. ఈసందర్భంగా ఏపీపీసీ చైర్మన్, ప్రధానో పాధ్యాయులు ఎం.రామ్మోహ న్‌రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధాయులు పి.విశాలాక్షీ నాగయ్యకు ధన్యవాదాలు తెలియచేశారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉదయ, ఎండి.యాకూబ్‌పాషా, ఓంకారచారి, జి.శౌరీలు, డి.సూర్యప్రకాష్ పాల్గొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.



# నల్లరాములు మృతి బీఆర్ఎస్‌పార్టీకి తీరని లోటు

**-మాజీ మంత్రి దయాకర్‌రావు**

**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలం దర్దెపల్లి గ్రామం గూడెల్లగూడెంకు చెందిన ఉపసర్పంచ్ నల్ల బుచ్చిరెడ్డి తండ్రి బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు నల్ల రాములు అనారోగ్యంతో మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం రాములు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గూడ రాఘువులు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి, జూన్ 2 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్, మాజీ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, ఈరవెన్ను ఎంపీటీసీ యాదగిరి, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, కదుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, ఉపాధ్యక్షులు మామిండ్ల వెంకన్న, బోనగిరి శ్రీను, ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్ ఈర్లరాజు, మాజీ దేవస్థాన డైరెక్టర్ పిట్టల సైదులు, గోపాలపురం మాజీ వార్డు సభ్యులు గుగ్గిళ్ల ముక్కద్దం, కర్ణాకర్, సోమసత్తి, సిద్దంకుమార్, శ్రవన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు తరలిన కాంగ్రెస్‌నాయకులు

**తరిగొప్పుల, జూన్ 2 ప్రభాతవార్త :**



హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయడానికి తరిగొప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడయా ఇన్‌చార్జి కొయ్యడ రాజుగౌడ్, తరిగొప్పుల గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం, మండల యూత్ నాయకులు సుంకరి అనిల్‌కుమార్, దామెర ఉదయ్‌కిరణ్, యూత్‌నాయకుడు తుమ్మలపల్లి ఉషా కిరణ్ తదితరులు తరలివెళ్లారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రఘునాథపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ దశాబ్ధి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురం యుగేందర్, పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్‌యాదవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ డి.నరేష్, మండల కాంగ్రెస్ ఆధ్వరనయంలో మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మండలంలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనివాస్‌రెడినడ, ఎఈవో కళ్యాణి, ప్రత్యేక అధికారులు ఎం.దీపక్‌కుమార్, అశోక్‌రెడ్డి, కంచనపల్లి పాక్స్‌చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్‌చైర్మన్ మూడు ధర్మ, ఇన్‌చార్జి సీఈవో ప్రశాంత్, కావటి భాస్కర్, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, గుగులోతు రేణా కొంరెల్లి, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, కవిత, శివాజీ, సందీప్, విజయ్, నాయకులు లింగాజీ నరేందర్, మహేందర్‌రెడ్డి, రవి, క్రాంతికుమార్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది..తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ వేడుకలు**

**మల్హార్‌రావు, జూన్ 2, ప్రభాతవార్త**



ధవాబ్దాల కలను, అమరవీ రుల త్యాగాలను గుర్తించి తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, ముమ్మా టికీ తెలంగాణ తెచ్చిన, ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌నేనని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలకేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, సొసైటీ వైస్ ఛైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, మాజీ ఎంపిటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, బండి స్వామి, నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, వేరాల వెంకటేశ్వరరావు, దేవరనేని అశోకరావు, లింగంపల్లి నరసింహరావు, పుప్పాల రాజు, ఇందారపు ప్రభాకర్, ఇందారం రాజసమ్మయ్య, రాగం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తరిగొప్పుల, జూన్ 2 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలలో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



బచ్చన్నపేట మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన తెలంగాణ పాటను గ్రామ పంచాయతీల వద్ద ప్రతీ ఒక్కరూ ఆలకించారు. తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, పీహెచ్‌సీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజు, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయాశాఖలకు చెందిన అధికారులు, అనధికారులు, సిబ్బంది, ఆయాపార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కిళ్లీకొట్టు దగ్ధం

**తరిగొప్పుల, జూన్ 2 ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు కిళ్లీ కొట్టు పూర్తిగా దగ్ధమైన సంఘటన తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో శనివారం అర్ధరాత్రి జరిగింది. కిళ్లీకొట్టు యజమాని జిడిగం శ్రీనివాస్ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగా దుకాణం తీసి రాత్రి కొట్టుమూసివేసానని, అర్ధరాత్రి కొట్టు పూర్తిగా దగ్ధం అయ్యిందని, దాదాపు ఒక లక్షరూపాయల నష్టం వాటిల్లిందని, ఇది ఎలా జరిగిందో అర్థం కావడంలేదని, తనకు అనుమానాస్పదంగా ఉందని బాధితుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, కిళ్లీకొట్టు దగ్ధం ప్రమాదవశాత్తు కరెంటుషాక్ సర్క్యూట్‌తో సంభవించిందా లేదా ఎవరైనా కావాలనే చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, వినోద-సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....**

పట్టణంలోని అమరవీరుల స్థూపానికి అమరవీరుల త్యాగాలను తలుచుకుంటూ క్లస్టర్ బాధ్యులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళ్లర్పించారు. పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దోపోజు తిరుమల సదానందం, నాగెళ్లి పద్మప్రసాద్, గద్దె రజిత, చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 13 ఏండ్ల ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్రం సహకారమైందని, పదేండ్ల కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి వికసించిందని తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయోజనాలను, పదేండ్ల ప్రగతి పాలన ఫలాలను పరిరక్షించుకునేందుకు మరో ఉద్యమ పంథాకు సిద్ధమవుదామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు అప్పల సుదర్శన్, తోట సుదర్శన్, రావుల సతీష్, మేడిద శ్రీనివాస్, ఎండి.ఇర్ఫాన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు మండల శ్రీనివాస్, మంద ప్రసాద్, బీరం నాగిరెడ్డి, నాయిని వేణు, ఫైసా ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, శివరాత్రిస్వామి, ఆబోతు రాజుయాదవ్, మడికొండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ మండల వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో నర్సంపేట పిసిసి సభ్యులు దొర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, రావుల మహిపాల్‌రెడ్డి ఎండి అన్వర్, గుంటుపల్లి ప్రభాకర్, బువ్వ వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుంధతి సూపరింటెంట్ రవికుమార్, ఎంపిటిసిలు, పిండికుమారస్వామి, బండి జగన్నాథం, మోర్తాల రాజు, కొంగర అరుణ రవి, మోహన్‌రావు, యుగేందర్, సీనియర్ అసిస్టెంట్ వీరన్న నాయక్, భాస్కర్, యుగేందర్ పాల్గొన్నారు. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంఆర్వో రవిచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటీ ఉమారాణి, ఆర్ఐలు మల్లయ్య, రాంబాబు, సారంగంలు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సిఐ రాజగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్‌కుమార్, పోలీసులు శ్రీనివాస్, సందీప్‌కుమార్, రాజశేఖర్ రాకేష్‌లుపాల్గొన్నారు. దుగ్గొండి స్థానిక హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహ్మద్, అజీజ్, సుశీల, సంధ్య, వీరభద్రంలు పాల్గొన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ జెండాను డాక్టర్ కిరణ్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్‌లు పాల్గొన్నారు. మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు ఆవిష్కరించారు.

**ఖానాపురంలో...**

ఖానాపురం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఎంఆర్వో కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రఘుపతి, అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు వీరితో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ తెలంగాణ అమరవీరులకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫని కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అరుణ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి, సరోజ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో ఏపిఎం ఈశ్వర్, కస్తూర్బాలో స్పెషల్ ఆఫీసర్ రజిని, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీల్లో చైర్మన్ సత్యనారాయణరెడ్డి, రవి, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఇ జోగానంద్, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే కాంగ్రెస్ మండల కార్యాలయంలో అధ్యక్షుడు గోపాల్‌నాయక్, అక్కల్‌చెడలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగురవేశారు. వీటితో పాటు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ వేడుకల సందర్భంగా జాతీయ జెండాలు ఎగురవేశారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రఘుపబ్లిక్ స్కూల్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నర్సంపేట,జూన్ 2, ప్రభాతవార్త



పట్టణంలోని న్యూశ్రీరఘుపబ్లిక్ స్కూల్‌కు చెందిన 2003-04 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మహేశ్వరంలోని గ్రీన్ రిసార్ట్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కోసం అమరులైన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులంతా కలిసి పాఠశాలలో చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు బోకెలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము ఎంత ఎదిగిన ఒదిగి ఉంటామన్నారు. పూర్వ విద్యార్థులంతా కలిసి ఒక పాట పాడారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి కలిశాము చదువులమ్మ చెట్ల నీడలో రఘు పబ్లిక్ స్కూల్‌లో అంటూ ఒకరికొకరు అనుభవాలు, ఆనందాలు పంచుకున్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోజనాలు చేవారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతుల రమేష్, రవీందర్, అశోక్, అర్లయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలోని దాసరిపల్లి గ్రామంలో యాదువుల కుల దేవదత అయినటువంటి గంగమ్మతల్లి, రేణుకెల్లమ్మ అమ్మవార్ల దేవాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలకు తరలిన ఉద్యమకారులు

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో, ట్యాంక్‌బండ్‌పైన ఘనంగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను ఆహ్వానించడం సంతోషకరమని తెలంగాణ జనసమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని ఎంతో మంది తెలంగాణ ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యంగా నష్టపోయి విదాయర్థులు ప్రాణాలు, త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు బొనగాని రవీందర్, పొట్ల పవన్, రజినీకాంత్, బిక్షపతి, మోటూరి రవి, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## దర్శనం నర్సయ్య మృతి ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటు

నర్సంపేట, జూన్ 2, ప్రభాతవార్త

పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీకి చెందిన ఎంసిపిఐ(యు) పార్టీ సీనియర్ సభ్యుడు దర్శనం నర్సయ్య మృతి ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఆదివారం ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పలువురు నాయకులు మృతుని కుటుంబాన్ని సందర్శించి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జిల్లా అధ్యక్షులు మాషుక్, గలవెల్లి జగపతి, గణిపాక బిందు, జన్ను జమున, గుజ్జుల ప్రియాంక, జయ, భారతి, ఎండి బాబు, ముష్పారపు రాజేందర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వ్యక్తి మృతి

నెక్కొండ, జూన్ 2, ప్రభాతవార్త



గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నెక్కొండలో గల సూర్య సినిమి థియేటర్ పక్కన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శం పడి ఉండగా ఆ సమాచారం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి ఇచ్చిన దరఖాస్తు మేరకు గుర్తు తెలియని వ్యక్తి శవంగా కేసు నమోదు చేసి అట్టి మృతదేహాన్ని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గల మార్చురిలో భద్రపరిచినట్లు మృతుడికి అందాజా (45) సంవత్సరాలు జుట్టు మెరిసి, మెరూన్‌కలర్ షర్టు, నల్లని ప్యాంటు దరించి ఉన్నాడు. అతను నెక్కొండ గ్రామంలో కాగితాలు ఏరుకుంటూ అడుక్కొని తినే వ్యక్తిగా గుర్తించారు. ఇతని వివరాలు తెలిసిన వారు నెక్కొండ ఎస్ఐ 8712685236,నెక్కొండ పీఎస్ 8712695026 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# అంకిత భావం, సేవా భావంతో పనిచేసి అమరు త్యాగాలకు స్వార్థకతను చేకూర్చాలి

-జయశంకర్ భూపాలపల్లి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

-ఘనంగా తెలంగాణ రాష్ట్ర

అవతరణ దినోత్సవ వేడుకలు

-అమరవీరుల స్థూపానికి

నివాళులర్పించి, గౌరవ వందనం

స్వీకరించి జాతీయ పతాకాన్ని


ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి





అంకిత భావంతో, సేవాభావంతో పని చేసి అమరుల త్యాగాలకు సార్థకతను చేకూర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడులను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని అమల వీరుల స్థూపానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఆవిష్కరించి నేటితో పదేండ్లు నిండాయని అన్నారు. ఈ రోజు జిల్లా అంతటా దశాబ్ది వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో ఆసువులు బాసిన అమర వీరులందరికి ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతూ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా, పెద్దలందరికి పేరు పేరునా ప్రణామాలు తెలిపారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబు దారీగా ఉండే ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పామని, దీంతో ప్రజలు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి ఈ సంవత్సరం జనవరి 6 వరకు సరికొత్తగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి 241 గ్రామ పంచాయితిల్లోను, భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజల నుండి లక్షా 30 వేల దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. దరఖాస్తులు స్వీకరణకు ప్రభుత్వ అధికారులను ప్రతి పల్లె పల్లెకు, ప్రతి బస్తీకి పంపించి గ్రామ సభలు నిర్వహించామని తెలిపారు. సంక్షేమ పథకాలకు అర్హులైనవారందరి నుండి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రజల నుండి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రజల నుండి ఆర్జీలన స్వీకరించామని అన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసి బస్సుల్లోన్ల మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 48 కోట్ల 76 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించు కున్నారని తెలిపారు. ప్రయాణ ఛార్జీల భారం తగ్గిపోవటంతో దాదాపు 1685 కోట్లు మహిళలు ఆదాచేసుకున్నట్లయిందన్నారు. ప్రజల ఆరోగ్య సేవలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చిందని, ఇందుకు ఆరోగ్య శ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకానికి డిసెంబర్ 9వ తేది నుండి ఇప్పటి వరకు 2 లక్షల 81 వేల 960 మంది ఆరోగ్య శ్రీ వైద్య సేవలను అందుకున్నారని, దాదాపు 659 కోట్ల మేరకు ప్రభుత్వం వైద్య సేవలకు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిదని, ఈ పథకానికి 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగ దారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నుండి ఇప్పటి వరకు 42 లక్షల 48 వేల కుటుంబాలకు ప్రతి నెలా ఉచితంగా గృహ విద్యుత్‌ను అందించినట్లు తెలిపారు. ఈ జీరో బిల్లులక ప్రభుత్వం 333 కోట్లు సబ్సిడీగా చెల్లించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణి చేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనివల్ల వంటింటి మహిళలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 41 లక్షల 73 వేల కుటుంబాలు లబ్ధిపొందాయన్నారు. దాదాపు 110 కోట్లు సబ్సిడి భారాన్ని ప్రభుత్వం బరించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, వీరిలో 53 శాతం పురుషులు, 47 శాతం మహిళలు ఉన్నారన్నారు. మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్మెంట్ బోర్డు, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు, టిజిపిఎస్సీ, సాంఘీక సంక్షేమ గురుకుల సొసైటి ఈ నియామకాలు చేపట్టయన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ నెల 9వ తేదిన జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సాగులో మెళకువలు పాటించి డిమాండ్ ఉన్న పంటల సాగు చేపట్టేందుకు వినూత్నంగా రైతు నేస్తం కార్యక్రమం చేపట్టామని, జిల్లాలోని రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా నేరుగా రాష్ట్ర అధికారులు, వ్యవసాయ నిపుణులతో ముఖాముఖి మాట్లాడే ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టామని అన్నారు. జిల్లాలోని 422 పాఠశాలల్లో 16 కోట్లతో చేపట్టిన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే జిల్లా అంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నామని అన్నారు. పాఠశాలల్లో అవసరమైన పనులన్ని గ్రామాల్లోని స్వయం సహాయక మహిళా సంఘాలతో చేయిస్తున్నామని, పిల్లల యూనిఫామ్ ను కుట్టించే పనులను వారికే అప్పగించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూతను అందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శాసనసభ, పార్లమెంట్, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని అన్నారు. కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ మునియనున్న నేపథ్యంలో మనందరం పరిపాలనకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతాలు నిరుపేదలు, నిరక్ష్యరాస్యులు అధికంగా ఉన్న మన జిల్లాలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరం సీనియర్, జూనియర్ అన్న తేడా లేకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని, అంకితభావం, సేవ భావంతో పనిచేసి అమరుల త్యాగాలకు సార్థకతను చేకూర్చుదామని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలను, అధికారులను, అనధికారులను ప్రాత్రికేయులను ఈ సందర్భంగా అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాడిన తెలంగాణ ఉద్యమ పాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మున్సిపాలిటిలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటిలో జాతీయ పతాకంను చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన వారందరిని స్మరించుకున్నారు. వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, కమీషనర్ టి రాజేశ్వర్, కౌన్సిలర్లు, కార్యాలయపు అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సంపత్‌రావు జాతీయ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు దాసరి సుధాకర్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనిది

భూపాలపల్లి, జూన్02, ప్రభాతవార్త

ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వరాష్ట్రం ఏర్పడిందని అమరుల త్యాగాలు మరువలేనిదని ఏఐటీయుసి బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు కొరిమి సుగుణ ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నాడు తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో అనేకమంది అమరులయ్యారని, మలిదశ ఉద్యమంలో అనేక మంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఇలాంటి రాష్ట్రంలో ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు పాలన సాగించటం లేదని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే పరిపాలన సజావుగా సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగసరపు శ్రీనివాస్, ఎం విజేందర్, నూకల చంద్రమౌళి, తాళ్లపోశం, కొమురయ్య, దోర్నాల తిరుపతి, పి శ్రీనివాస్, ఎల్ శంకర్, ఎన్ రమేష్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్,జూన్ 02, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, ఐటిడిఏ ప్రాంగణం, ఏఎస్పీ కార్యాలయం, గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో న్యాయమూర్తి జస్టిస్ ఎం.వెంకటేశ్వర్లు న్యాయవాదుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఐటిడిఏ ప్రాంగణంలో పీవో ప్రతీక్‌జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై పీ.వీ.ఎన్.రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్‌ఎస్సై మధుప్రసాద్‌ల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరంపోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలిపారు. ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వసంతంలోకి అడుగు పెడుతూ ఉత్సాహ పూరిత



వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే.దామోదర్‌రావు సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సంబంధించిన సీఆర్‌వో కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజుల, సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ప్రత్యేక సబ్ జైలు నందు జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి కే.చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా ఐకేపీ ఏపీఎం వెలుగు సిబ్బంది, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ గేయాన్ని ఆలపించారు. అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో కూడా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 10 ఏళ్ళ కేసిఆర్ పాలనలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ఎందరో అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. మండల నాయకులు ఆకోజు సునీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర వెంకటరమణ, మానె రామకృష్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, రేపాక పూర్ణచంద్రరావు, కోలా రాజు, పడిసిరి శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని రూపా స్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు జీవన ఉపాధి కొరకు రూ.2లక్షల విలువ గల 12 తోపుడు బండ్లు)ను పంపిణీ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి, దాతలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ .. భద్రాచలం రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ మొయినాబాద్ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, మునికేశవ్, రఫీ, మధు, అజయ్‌కుమార్, అజీమ్, చలపతి, శ్రీధర్‌రెడ్డి, సాంబశివరావు, బంధు నరసింహారావు, చైతన్య, పాషా, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చర్ల కార్యాలయం వద్ద చైర్మన్ పరుచూరి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్‌లు ఉప్పలపాటి సత్యనారాయణ, సుందరి పెద్దిరాజు, దుబ్బా సత్యం, మచ్చా జగన్నాధం, మునిగెల శ్రీనివాసరావు, శేశెట్టి శారద, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతూరి వెంకట్రావు, వర్తక సంఘం అధ్యక్షుడు శేశెట్టి సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణు, తోటమళ్ళ వరప్రసాద్, సంఘం కార్యదర్శి ఎస్.డీ.జిలాని, సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రాజమండ్రిలోని శ్యామలనగర్‌కు చెందిన ఎస్.దుష్యంత్, సునీల దంపతులు రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన వీరు దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజుకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు దాతలకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## సమాచారం మాకు బహుమతి మీకు

**-మావోయిస్టుల సమాచారం కోసం**

**-పోలీసు వినూత్న ప్రచారం**

చర్ల, ప్రభాతవార్త :

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల అణచివేత లక్ష్యంగా పోలీసులు పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘాను ఏర్పాటు చేసిన పోలీసులు మావోయిస్టుల సమాచారం నిరంతరం సేకరించేందుకు పటిష్టమైన కొరియర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మరో అడుగు ముందుకేసి మావోయిస్టుల సమాచారం ఇస్తే బహుమతి ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. అందులో భాగంగా సమాచారం మాకు బహుమతి మీకు అనే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. నిషేధిత మావోయిస్టులకు చెందిన ఫోటోలను వాల్‌పోస్టర్లలో ముద్రించి సమాచారం ఇస్తే బహుమతి ఇస్తామని మండలంలోని పలు గ్రామాలలో ప్రాంతాలలో వాల్ పోస్టర్‌ను అతికించారు. ఎవరికైనా మావోయిస్టుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఫోన్ నెంబర్‌లు కూడా పోస్టర్‌లో వెల్లడించారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గాలి వాన బీభత్సం

**-పిడుగుపాటుకు జెర్సీ ఆవు మృతి**

**-ఒడితలలో ఎగిరిపోయిన రైతువేదిక రేకులు**

**-జడల్‌పేటలో కూలిన విద్యుత్ స్తంభాలు**

**-చిట్యాలలో విద్యుత్ సరఫరా బంద్**

చిట్యాల, జూన్ 2, ప్రభాతవార్త



మండలంలో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. పిడుగుపాటుతో ఆవు మృతి చెందగా, రైతు వేదిక రేకులు ధ్వంసం అయ్యాయి. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతో విద్యుత్ సరఫరా బంద్ అయింది. ఆదివారం సాయంత్రం తొలకరి వాన చినుకులు పడడంతో ప్రజలు ఉష్ణోగ్రతల నుండి ఊపిరి పీల్చుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా గాలివాన కొంతమేరకు బీభత్సం సృష్టించింది. మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన అన్న రాయమల్లు జెర్సీ ఆవుపై పిడుగుపడడంతో ఆవు అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఒడితల గ్రామంలోని రైతువేదిక రేకులు గాలికి కొట్టుకుపోయాయి. అలాగే జడల్‌పేట, చిట్యాల గ్రామాలలో గాలి బీభత్సానికి చెట్టు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరా బంద్ అయింది. దీంతో కొన్ని గ్రామాల ప్రజలు రాత్రంతా చీకట్లోనే గడపవలసి వచ్చింది. మార్కెట్‌లోకి వచ్చిన రైతుల ధాన్యం తడిసి ముద్దయ్యింది. గాలివాన బీభత్సానికి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్న ఏఎస్ఐ కొమురయ్య

ప్రభాతవార్త-సుబేదారి:



పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సం పురస్కరించుకొని ఆదివారం ఏఎస్ఐ కొమురయ్యకు ఉత్తమ సేవా పథకాన్ని సీపీ అంబర్‌కిషోర్‌ఝా అందించారు. డిపార్టుమెంట్లో ఉత్తమ సేవా ప్రతిభ కనబర్చిన హనుమకొండ ఎస్‌హెచ్‌వోకు చెందిన ఏఎస్ఐ కొమురయ్యకు ఉత్తమ సేవా పథకం అందినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీతో పాటు డిపార్టుమెంట్ సిబ్బంది ఆయనను అభినందించారు.

## మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :

మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆదివారం చర్లలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద సప్పా శీతారావమ్మ జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు అందజేసిన రూ.5వేల ఆర్థిక సహాయంతో సుమారు 300ల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలం చివరి ఆదివారాలు కావడంతో ఆకలితో వచ్చే జనం బాగా పెరిగారని, దాతలు కూడా పెద్ద మనస్సుతో స్వీట్స్ పంపిణీతో పాటు అందరికి అన్నం సరిపడే విధంగా అన్నదానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని చైర్మన్ లయన్ నీలిప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగూరు నరసింహారావు, ముమ్మనేని అరవింద్, దొడ్డి రమణారావు, సూరిబాబు, ఉమ్మలేటి మల్లికార్జునరావు, మర్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిలో సింగరేణి సంస్థ పాత్ర కీలకం





## - మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలపాలి - రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ పీవీకాలనీలోని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. అక్కడ నుంచి నేరుగా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హన్‌మాన్ టెంపుల్ వద్ద అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అక్కడ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించి నివాళిలు అర్పించారు. అక్కడి నుండి జీఎం కార్యాలయానికి చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవనుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సింగరేణి సంస్థ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో సంస్థ సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం సారథ్యంలో ఎంతగానో పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తూ విద్యుత్ ఉత్పాదక రంగంలో సత్తా చాటడమే కాకుండా రక్షణ, పర్యావరణ విభాగాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. 2024-25 సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 127.6లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టికృషితో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎంలు సలగల రమేష్, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, పీకేఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, సెక్యూరిటీ అధికారి అబ్దుల్‌షబ్బీరుద్దీన్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు రామనర్సయ్య, కృష్ణంరాజు, సీఎంవోఏఐ మణుగూరు బ్రాంచి అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

**కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను జెడ్పీ కార్యాలయంలో, తన క్యాంపుకార్యాలయంలో చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1956 సంవత్సరంలో భాషా ప్రయుకనత రాష్ట్రాలు ఏర్పడిన సందర్భంలో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేసినప్పుడు ఆరు సూత్రాల అమలు ఒప్పందం జరిగిందని, కానీ ఆరు సూత్రాల్లో ఏ ఒక్కటి అమలు జరగకపోవడంతో 1969 సంవత్సరంలో మళ్లీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్‌తోనాన్ ముల్కీ, గోబ్యాక్ అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం మరొకసారి ఊపందుకొని అప్పటి నుంచి ఇప్పటి వరకు దశలవారీగా ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఉమ్మడి పోరాటాలను సాగించారన్నారు. ఈ ఉద్యమంలో అసువులు బాసిన వారి ప్రాణ త్యాగాల ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ సత్యనారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు: కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్ర ప్రజలకు దేవత అని, ప్రజలందరూ ఆమెకు రుణపడి ఉంటారని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్ళు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఉత్సవాలు జరుపుకున్నారు. అయ్యప్ప నగర్‌లోని పొగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, లలయితా గంగాధర్, తుమ్మల శివారెడ్డి, ఎన్‌వీఆర్‌కే ఆచార్యులు, జమ్ముల సీతారాంరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, దొప్పలపూడి సురేష్, చింతా నాగరాజు, మిర్యాల కమలాకర్, కాపర్తి వెంకటాచారి, సాదం రామకృష్ణ, బత్తుల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, భూక్యా గిరి ప్రసాద్, పాబోలు నాగేశ్వరరావు, చాంద్‌పాషా, మధు, పులి సత్యనారాయణ, నల్లమల సత్యం, భువనసుందర్‌రెడ్డి, కాపా శ్రీను తదితరులువ పాల్గొన్నారు.





## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా రిటర్నింగ్ అధికారి బృందం

**ఖమ్మం,జూన్ 2, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మం లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్, జి.కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్‌భట్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్ల టేబుళ్ల ఏర్పాట్లు, సిబ్బంది,ఏజెంట్ల ప్రవేశం తదితర ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారి,పరిశీలకులకు వివరించారు. ఈవీఎంస్ట్రాంగ్ రూంల నుండి కౌంటింగ్ హాల్‌కి ఈవీఎంల రవాణాకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. సజావుగా కౌంటింగ్‌కి అన్ని చర్యలు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్‌సురభి, బి.సత్యప్రసాద్, డి.మదుసూదన్ నాయక్, ఎం.రాజేశ్వరి, గణేష్, రాజేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



## - జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహక శక్తులపట్ల కఠినంగా ఉంటూ సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేర్లు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీఎస్పీలు రెహమాన్ సతీష్‌కుమార్, మల్లయ్యస్వామి, సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, సత్యనారాయణ, ముత్యం రమేష్, ఆర్‌ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వరరావు, ఎస్సైలు, పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 25వ డివిజన్‌లో జాతీయ పతాకావిష్కరణ

**కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా వడ్డెబోయిన నరసింహారావు ఆధ్వర్యంలో 25వ డివిజన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. అనంతరం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజలకు మంచి ప్రజా పరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ, ఎస్‌కె ఖాజా నగర కాంగ్రెస్ నాయకులు ఎం.నాగభూషణం, బండారు శ్రీనివాసరావు, ఏరువ కృష్ణమూర్తి, ఎలగందుల శ్రీనివాసరావు, సంపటం నరసింహారావు, కొలికపొంగు రమేష్, అప్పిరెడ్డి రాకొండే కృష్ణ, వల్లా మోహనరావు, మహంకాళి చంద్రశేఖర్, మహిళలు మంచ మంగమ్మ, లతీఫ్ బి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ పండుగ

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



మండల పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జెడ్పిటిసి వంగ రవి హాజరయ్యారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల అమితా రమేష్, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్‌తో వివిధ కార్యాలయంలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరించారు. భారత దేశంలోనే ప్రసిద్ధి గురించిన ఎంసిఆర్‌సి బ్యాంక్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ మారుపాటి రామిరెడ్డి జెండా ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో వీరేశం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, యువకులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోహార్లు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు కాంగ్రెస్ నేతలు జోహార్లు తెలిపారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిదిగా మండల కాంగ్రెసన పార్టీ అధ్యక్షులు ఐలయ్య జెండా ఆవిష్కరించి అమరవీరులకు జోహార్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నేతలైన కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాష్, ఆథర్ రవి, చంద్రశేఖర్ గుప్తా, చిగురాల స్వరూప, మాడుల కొమురయ్య, మాచర్ల సదానందం, గుడికందుల రాజు, ఇట్ట వేణి నాగరాజు, మాడు గుల సంపత్, జక్కు అనిల్, సాతూరి జమ్స్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ వల్లనే తెలంగాణ ఏర్పాటు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బీజేపీ వల్లనే సాధ్యమైందని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పృధ్వీరాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో 1200 మంది అమరులైన తరుణంలో అప్పటి పార్లమెంట్ సభ్యురాలైన సుష్మ స్వరాజ్ బీజేపీ 160 ఎంపీలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయకుంటే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని హెచ్చరించడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రకటించిన దాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో సబ్బండ కులాలకు సంబంధించి తోరణం తొలగించడం బాధాకరమని ఆవేదన వ్యక్తమం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల కొమురయ్య, చిదురాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గోదల సంపత్, అయిత సాయి తేజ, కరుణాకర్, సదానందం, కంకల సదానందం, భోజ్జపురి పృధ్వి, జ్ఞానేశ్వర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎన్.విజయ్‌కుమార్ తహసిల్దార్ కార్యాలయంలో జగత సింగ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి వివిధ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లతో పాటు గ్రామ కార్యదర్శులు 10 సంవత్సరాల ఆవిర్భావ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డితో పాటు పిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సంతాజి, శనిగరం వెంకటేష్, సాంబయ్య, గొర్రె మహేందర్, శ్రీకాంత్ బక్కి, డాక్టర్ రమేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో అవతరణ దశాబ్ది ఉత్సవాలు

*గంగారం, జూన్ 2, ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు జాతీయజెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన పోరాటంలో భాగంగా అమరులైన వారికి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సుబ్బయ్య, శంభయ్య, రాదారపు కొమురయ్య, ఎస్కె సయ్యద్, ఈసం నర్సక్క, విజయ్‌కుమార్, సారయ్య, శ్రీధర్, యాదగిరి, బాబు, సమ్మయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కేసముద్రం, జూన్ 2, ప్రభాతవార్త*



కేసముద్రం జెడ్పీ హైస్కూల్‌లో విద్యను అభ్యసించిన 2004-05 విద్యాసంవత్సరపు ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఈమేరకు అమీనాపురం రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలాంటి వేదికల ద్వారా కలుస్తూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని కోరారు. ఆ విద్యాసంవత్సరంలో తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు వీరయ్య, రామానుజాచారి, వెంకటయ్య, రాజవీరు, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, సాయిలు, మధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లవి, రమేష్, ప్రవీణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**- జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షుడు**

*రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త:*



రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించాఉ. మండల పార్టీ అధ్యక్షుడు జూన్ 2 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు రైతులు రైతు కూలీలు మేధావులు ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకుల పోరాటం వల్ల కాంగ్రెసన పార్టీ అప్పటి అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో లోకసభలో తెలంగాణ ప్రకటించడం జరిగిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత కరెంటు, ఉచిత కరెంటు త్వరలో రైతు రుణమాఫీ కూడా చేయబోతున్నారు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు సీనియర్ నాయకులు, బీసీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, కుమార్ స్వామి, చిర్ర మల్లయ్య, అప్రోచ్ నాయకులు కృష్ణారెడ్డి మచ్చ నిలయ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, భగవాన్ మచ్చా రమేష్, కోతి కళ్యాణన ఉబ్బని అశోక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీనన, మండల నాయకులు గ్రామపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*



గూడూరు మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ విద్యా సంస్థలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. గూడూరులోని గ్రామపంచాయతి కార్యాలయంలో, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్వేత జాతీయ పతాకాన్ని ఎగురవేయగా మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుజాత, పోలీస్‌స్టేషన్‌లో సిఐ బాబురావు, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఎగురవేసారు. అదేవిధంగా స్థానిక పలు ప్రభుత్వ సంస్థలలో ఆయా అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసారు. గ్రామపంచాయతి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిటిసి కత్తి స్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో అంగడి సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూకల సురేందర్, చీదురు వెంకన్న, కటార్‌సంగ్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ సాయం

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లెపెల్లి శివారు ఎస్సీకాలనీకి చెందిన ఇళ్ల మైసయ్య అనారోగ్యంతో మృతి చెందగా గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట అన్న వెంకన్న, మందుల సారయ్యులతో పాటు బొల్లెపెల్లి గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

*గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త*



మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళ చిన్నబోయిన పెద్ద యాదమ్మ (45) గత నెల 31న ఇంటి నుండి అదృశ్యమైనట్లు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు. మతిస్థిమితం సరిగా ఉండని కారణంగా ఆమె ఇల్లు విడిచి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసారని, ఈ మహిళ ఆచూకి తెలిసిన వారు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిధిగా హాజరైన ఎస్పి కిరణ్ ఖరే, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న అధికారికంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్ళు పూర్తి చేసుకుందన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనేచేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికి ఒకే రకమైన సేవలు అందించాలని అన్నారు. అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాద్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత బాద్యతతో



పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పి కోరారు. అనంతరం ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను, కేంద్రం, రాష్ట్రాలకు చెందిన వివిధ పథకాలను ఎస్పి కిరణ్ ఖరే పోలీసు సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

**- తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం విజయవంతమై నేటికి పదేళ్లు**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణరాష్ట్రం ఏర్పడి పదిసంవత్సరాలు పూర్తిచేసుకొని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రాష్ట్ర ఉత్సవాలకు హాజరైన స్వాతంత్ర సమరయోధులు, న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, కవులకు, ఉద్యమకారులకు,





కర్షకులకు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులతోపాటు జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఆదివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంనందు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జాతీయపతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు అరవైఏళ్లుగా చేసిన పోరాటం విజయవంతమై జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రసాధనకోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం మనందరం సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందని, ఆరు దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంటూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంన్నదని ఇది మన తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధితో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సర్కారు వైద్యంలో పెనుమార్పులు తెచ్చామని, ఇంటింటికి తాగునీరు, రైతాంగానికి



చేసిన మేలు, మహిళా సంక్షేమం, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, వ్యవసాయంలో సాధించిన విజయాలు సంక్షేమానికి జిల్లాలో వచ్చే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి పంటలు కలకలలాడుతూ ఉండాలని, రైతులకు మంచి జరిగి ఆర్థికంగా పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. 2024, మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షలో జనగామ జిల్లానుంచి 6,692మంది విద్యార్థలు పరీక్షలు రాయగా 6,569మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లాలో 10,551మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6,594మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధిస్తున్నారన్నారు. అదేవిధంగా ఇటీవల శాసనసభ, పార్లమెంట్ శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నందున ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో 76.34శాతం ఓటింగ్ పోల్ అయ్యిందని, దీనికి సహకరించిన అధికారులను, ప్రజలను అభినందించారు. లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్, భువనగిరి పార్లమెంట్ నియోజకవరనగ పరిధిలో ఉన్న జనగామ జిల్లా ఓటింగ్‌శాతం 2019లో 68.26పోల్‌కాగా 2024లో 74.96ఓటింగ్‌శాతం పోల్ అయ్యి 6.6ఓటింగ్‌శాతం పెరగడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇది సాధిం చేందుకుగాను సహకరించిన ఓటర్లకు, జిల్లా యంత్రాంగానికి ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియచేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా అంకితభావంతో పనిచేసి అమరుల త్యాగాలకు గుర్తింపును తీసుకొద్దామని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్, జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జనగామ ఆర్డీవో కొమురయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆశాలు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు జిల్లా కోర్టు ప్రాంగణంలో పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, ఏవో అనితవాని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, న్యాయసేవధి కార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-విద్యార్థులను అభినందించిన ఎస్పీ కిరణ్ ఖరే**

*భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ కుటుంబాలకు చెందిన పదవ తరగతి లో మంచి ఫలి తాలను అందించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో హెడ్ కోటర్స్ లో పనిచేస్తున్న మహాదేవపూర్ మండలానికి చెందిన బాల్నే రాజశేఖర్ రెడ్డి కుమారుడు రేవంత్ రెడ్డి కి జిల్లా ఎస్పీ మెమెంటో అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరా లను అధిరోహించి దేశానికి సేవలు చేయాలని విద్యార్థులను కోరారు. ఉన్నత చదువులలో ఉత్తమ ఫలితాలను అందించిన పలువురు విద్యార్థులకు కూడా ఈ సందర్బంగా ఘనంగా సన్మానించారు.

# ములుగులో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం**

**సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి**

**విజయవంతంగా మేడారం మహా జాతర**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, ప్రభాతవార్త :*

జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, జిల్లా ఎస్పీ డా. శబరీష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరినీ స్మరించుకుంటూ, జిల్లాలో అమలు



చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్‌లు పి. శ్రీజ, సిహెచ్ మహేందర్ జీ, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, అదనపు ఎస్పీ సదానందం, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజు కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా ములుగు ఆర్డీఓ కార్యాలయంలో కె. సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో విజయ భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

